# నవతరం

తెలుగు దినపత్రిక



ప్రజల మధ్య నిలిచి, వారి సమస్యలను
తన సమస్యలుగా భావిస్తూ,భవిష్యత్తుపై
ఆశలు నింపుతున్న మీ నాయకత్వ ప్రయాణం
ఇంకా ఎన్నో మైలురాళ్లు అధిగమించాలని
మనస్పూర్తిగా కోరుకుంటున్నాం.
మన ప్రియతమ నాయకుడు
**శ్రీ పేరాడ తిలక్ గారికి**
హృదయపూర్వక
**జన్మదిన శుభాకాంక్షలు**

**శ్రీ పేరాడ తిలక్ గారు**
టెక్కలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్



గొండు చాందిని మురళి
నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు



రోణంకి ఉమా మల్లయ్య, ఎంపీపీ, కోటబొమ్మాళి



దుబ్బ వెంకటరమణారావు
జెడ్పీటీసీ, కోటబొమ్మాళి



అన్నెపు రామారావు
వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు



సంపతిరావు హేమసుందర్ రాజు
వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు



నూక సత్యరాజు
వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు



పొన్నాన మోహనరావు
వైసీపీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి



తర్ర అప్పలనాయుడు
ఎంపిటిసి, తిలారు



సింగుపురం వినోద్
నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు



బగాతి దివాకర్
నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు



పేడాడ వెంకటరావు
నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు



సుంకరి జనార్ధన్ రెడ్డి
నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు



మెండ జగన్
మండల యువజన విభాగం అధ్యక్షులు



రామపాత్రుని శివారెడ్డి
వైసీపీ జిల్లా కార్యదర్శి



మెట్ట ఈశ్వరమ్మ
వైసీపీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు



తలగాన గణపతిరావు
సర్పంచ్, ఎత్తురాళ్ళపాడు



బొడ్డు వెంకటరమణ
జిల్లా వైఎస్ఆర్ పార్టీ కార్యదర్శి

నవతరం
తెలుగు దినపత్రిక
RNI NO. APTEL/2014/58326
సంపుటి : -13 సంచిక : 85 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి
25-01-2026 ఆదివారం వెల : 1 /- పేజీలు : 4

# అందరి ఆరాధ్యుడు ఆదిత్యుడు



- నాటి హర్షవల్లి నేటి అరసవల్లి
- సూర్యదర్శనంతో రోగాలు దరిచేరవని భక్తుల నమ్మకం

ఉషోదయ కిరణాలతో సమస్త జీవరాశులకు నవచైతన్యం, ఉత్తేజాన్ని ప్రసాదించే ఆ సూర్యభగవానుడిని మనసా వాచా కొలిచేందుకు ఉత్తరాంధ్ర వాసులకు చేరువలో నిత్య పూజలు అందుకుంటున్న ఆలయమే అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయం. ఆరోగ్యప్రదాతను రథసప్తమి రోజును దర్శించుకుని, తరించాలని యావత్ తెలుగువారితో బాటు ఒడిశా వాసులు కూడా వచ్చి దర్శించి తరించడం ఈనాటిది కాదు. కొన్ని వందల ఏళ్లుగా భక్తులు సూర్యారాధనలో ఇక్కడికి వస్తున్నారు. పిలిస్తే పలికే దేవునిగా సూర్యదేవునిపై కొండంత నమ్మకంతో దర్శనం చేసుకుని, తమ అనారోగ్యాల నుంచి విముక్తి పొంది, ఆరోగ్యవంతులమవుతామని ఆశతో వస్తుంటారు. భాస్కరుణ్ణి పూజించి, తరించి అన్ని కష్టాలూ తొలగించుకోగలమని భక్తులు నమ్ముతారు. అందుకే పిల్లలు లేనివారు తమకు బిడ్డలు పుడితే సూర్యనారాయణుని పేరే పెట్టుకుంటామని ఆలయంలోనే తమ నిర్ణయాన్ని దేవునికే చెప్పుకునే వారు. అలా ఆదేవుని కరుణతో వారికి పుట్టిన బిడ్డలకు వందల ఏళ్లుగా సూర్యనారాయణుని పేరు పెట్టుకోవడం ఆనవాయితీ వస్తూనే ఉంది. వీటితో బాటు సూర్య దేవాలయ ఆవరణలో ఉన్న ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఆ దేవదేవుని దయ, కరుణ, నిరంతరం కోరుతూ తమబిడ్డలకు సూర్యనారాయణుడి పేరు పెట్టుకునేవారే అత్యధికంగా ఉండేవారు. ఇప్పుడు నేటితరం మూడక్షరాల పేర్లకు దిగిపోయి మార్తాండ, ఆదిత్య, సూర్య, ఉషోదయ్, ఉషశ్రీ, లాంటి పేర్లతో సూర్యదేవుని పేరు పెట్టుకుని కొత్తపేరు పెట్టుకున్నామని ముచ్చటపడుతున్నారు.



నవతరం -అరసవల్లి

ఒకప్పుడు ఈ అరసవల్లి గ్రామాన్ని హర్షవల్లి అనే వారనీ అదే కాలక్రమంగా అరసవల్లిగా మారిందని చరిత్ర పుటలే చెబుతున్నాయి. మహా భాస్కర క్షేత్రంగా పిలుస్తున్న ఆ ఆలయాన్ని సురలోక పాలకుడైన దేవేంద్రుడే నిర్మించాడని పురాణ గాధ ఒకటి భక్తులచే చెప్పబడుతోంది. అందుకే ఈ భాస్కరాలయం భక్తకోటి కోరిన కోరికలు తీర్చేం ఆలయంగా ప్రసిద్ధికెక్కింది. ఇక దేవేంద్రుడు ఎందుకు ఈ ఆలయాన్ని ఈ కళింగాంధ్రలో నిర్మించారో అందుకుగాను పురాణగాధలు కూడా ఉన్నాయి. ఆయనకు ముని శాపంతో ఏర్పడ్డ అనాకారితనం వదిలించుకునేందుకు పలుచోట్ల ఆలయాలను నిర్మించాడని కథనాలున్నాయి. చరిత్ర పుటలను తిరగేస్తే అరసవల్లిలోని శ్రీ సూర్యదేవాలయాన్ని కళింగ రాజ్య పాలకులు తూర్పు గంగరాజులలో ప్రముఖుడైన దేవేంద్రవర్మ క్రీస్తు శకం 545 లో నిర్మించినట్టు వివరాలు లభించాయి. ఆ తర్వాత ఒకటో దేవేంద్రవర్మ క్రీస్తు శకం 648 లో సూర్యగ్రహణ సమయాన సూర్యదేవుని ఆరాధనలో తరించే ఆదిత్య విష్ణుశర్మ, భానుశర్మలనే బ్రాహ్మణులకు అరసవల్లి సూర్యనారాయణ ఆలయంలో అర్చకత్వంతో పాటు మరి కొన్ని గ్రామాలను దానం ఇచ్చినట్టు ఆలయ పరిసరాల్లోని లభ్యమయ్యే శాసనాలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తు శకం 1077-1150 సంవత్స రాల మధ్య జీవించిన అనంతశర్మ చోడగంగ దేవరాజు సూర్యదేవునికి, శ్రీకూర్మనాధునికి భూదానం చేసినట్టు అరస పల్లిలో దొరికిన శాసనాల ద్వారా తెలుస్తోంది. క్రీస్తు శకం 1609 నాటి శాసనంలో అరసవల్లిలో ఓ విద్యాలయం విద్యార్థులకు ఉచిత భోజన వసతితోపాటు చెరువు తవ్వకానికి భూదానం చేసినట్టు తెలిపారు. క్రీస్తు శకం 1434 లో తూర్పుగంగ వంశం అంతరించినంత వరకు ఆదిత్యుడికి నిత్య పూజలకు లోటు లేకుండా కొనసాగేలా చేసారు. తమ అరసవల్లిలో సూర్యదేవాలయం నిర్మాణం చేసిన దేవేంద్రవర్మ కళింగ దేశ రాజధానిగా శ్రీముఖలింగంలో ఉన్న రోజుల్లో అక్కన్న, సూరప్ప అనే సోదరులు రాజు దర్శనానికి వెళ్లారు. తమ ఆరాధ్య దేవుడైన సూర్యదేవునిపై భక్తిదాయకమైన కొన్ని పద్యాలను తామే రచించినట్లు చెప్పి చదివి, విన్పించి రాజ మన్ననలు పొందారు. కలలో సూర్యభగవానుడే కనిపించినట్లు జన్మ ధన్యమయ్యిందని చెప్పారు. ఆ సోదరులు దైవభక్తిని మెచ్చి వారిని అరసవల్లి సూర్యదేవాల యానికి అర్చకులుగా దేవేంద్రవర్మ, నియమించినట్టు కొన్ని రచనల ఆధారంగా తెలుస్తోంది. ఆ అక్కన్న- సూరప్పల వంశాలే ఇప్పిలి వంశాలుగా ఉన్నాయనే కథనం ఒకటి విన్పిస్తుంది.

ఈ సోదరులే శ్రీముఖలింగం వెడుతున్నప్పుడు వంశధార నదిలో ఒక లోహపు పెట్టెలో తాళపత్ర గ్రంథం దొరికిందని, అందులో సూర్యదేవుని పూజా విధానాలు చరిత్ర చెబుతుంది. ఆనాటి పూజావిధానాలే ఉన్నాయని మహారాజుకు వారు తెలిపినట్టు నేటికి ప్ర సూర్యదేవాలయంలో ఆచరణలో ఉన్నాయి. అప్పటి అర్చకుల వారసులే ఇప్పటికీ ఆలయ అర్చకులుగా కొనసాగుతున్నారు. గంగ సా వంశరాజులు తరువాత అలయ ఆలనాపాలన నాగా ఆలయాన్ని తగ్గుముఖం పట్టిన నేపధ్యంలో గజపతులు అరసవల్లితో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ఆలయాలకు



పలువిధాలుగా దైవసేవలను విస్తరించారు. క్రీస్తు శకం 1599 లో హజరత్ కులీకుతుబ్షా క్రీ కూర్మం వరకూ దండయాత్ర జరిపి అరసవల్లి చెన్న ఆలయాన్ని ధ్వంసం చేసినట్టు సౌత్ ఇండియన్ ఇన్స్క్రిప్షన్స్ 5 వ సంపుటం ఆధారంగా తెలుస్తోంది. తురుష్కుల ముష్కర దురాగతం సద్దుమణిగాక ఆలయ నిర్మాణానికి ఆనాటి అర్చకులే నానాయాతనలు పడి దాతల సాయంతో నిర్మాణాలు చేసారు. 16వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి నిజాం నవాబు సుబేదార్ వచ్చిన షేర్ మహమ్మదాఖాన్ నవాబుల జో మెప్పు కోసం తానే ఈ ధ్వంసం చేసి దాన్ని ఒక శాసనంలో లిఖించుకున్నారు.


అయితే నవాబుల వద్ద ఉద్యోగిగా ఉన్న ఆ సీతారామస్వామి అనే పండితుడు మహమ్మదా ఖాన్ దుందుడుకు తనాన్ని గ్రహించి, అతడి దాడికి ముందే ఆలయంలో 2. మూలవిరాట్టు పరిసరాల్లో గల బావిలో దాచేశారట. ఈ విధానాన్ని ఆనాడు దేశమంతా హిందువులు ఆలయాల్లో మూలవిరాట్టు లను తాగునీటి బావుల్లో దాచేవారని పెక్కు ముస్లిమ్ దండయాత్రల్లో 2 మూలవిరాట్టులకు ఏమీ కాకూడదని ఆనాటి హిందువుల తపన ప్రతిచోట కన్పించేదని చరిత్ర చెబుతోంది. ఆ తర్వాత చిక్కోలు (శ్రీకాకుళం) ప్రాంతం చాలాకాలం ముస్లిమ్లు పెద్దరికంలోనే సాగింది. ఇంగ్లిష్వారి ప్రాబల్యం పెచ్చుపెరగడంతో ముస్లింలలో నెలకొన్న పరమత ద్వేషానికి ఆలయాల పై గుర్రెత్తిపోవడానికి - అవకాశం కుంటుపడి పోసాగింది. ఈ నేపధ్యంలో ధ్వంసం చేయబడ్డ ఆలయాల పునర్నిర్మాణాలకు హిందువులు సిద్ధపడ్డారు. ఎక్కడకక్కడే తిరిగి నిర్మాణాలు పలుప్రాంతాల్లో చేయగలిగారు. " కానీ, అరసవల్లిలో ఆలయ పునర్ నిర్మాణం అంతా అనుకోవడం - వరకే గాని నిర్మాణం కాలేదు. ఆ క్రీ.శ .1778 లో ఎలమంచిలి. పుల్లాజీ అరసవల్లి సూర్య దేవాలయం పునర్ నిర్మాణానికి తలపెట్టారు.

ఆ గ్రామంలో బావుల్లో వెతికించి మూలవిరాట్ను కనుగొని బయటకి తీసి, ధ్వంసమైన ఆలయాన్ని తిరిగి యధాతథంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ చేసారు. ఆ తర్వాత ఇప్పిలి జోగారావు ఆలయ ధర్మకర్తగా ఉన్న సమ యంలో సారవకోట మండలం అలుదు గ్రామస్థులైన వరుదు బాబీ దంపతులు ఆలయాలకు ప్రత్యేక వాస్తు ప్రకారం గర్భగుడిపై గోపురం స్థానంలో ఒరిస్సా సంప్రదాయంలో నిర్మాణం తలపెట్టి 23 ఫిబ్రవరి 1999 నాటికి పూర్తిచేసారు. ఆ ఏడాది, మహాకుంభాభిషేకం, మహాసౌరయాగం అత్యంత వైభవంగా జరిగింది.

## స్థల పురాణంను తెలుసుకుందాం

మహాభారత యుద్ధం నాటి రోజుల్లో బలరాముడు తీర్థయాత్రలకు బయలు దేరాడు. అనేక ప్రాంతాలలో అనేక ఆలయాలను సందర్శించి, కరువు కాటకాలకు నెలవైన కళింగ ప్రాంతంలో ప్రవేశించాడు. ప్రజలందరూ తమను ఈ బాధ నుండి విముక్తులను చేయవలసిందిగా బలరాముని ప్రార్థింపగా అతను తన హలాయుధాన్ని భూమిలోకి జొప్పించి జలధార వచ్చేలా చేశారు. బలదేవుని తవ్విన జలధారయే నాగావళిగా ఉద్భవించినది. కాబట్టి నాగావళి (లాంగుల్య నది) అని పిలివబడుతోంది. ఈ నాగావళి నది తీరమందు బలరాముడు ఐదు విశిష్ట శివాలయాలను కూడా నిర్మించెనని పురాణాలు చెబుతున్నాయి. అందులో మొదటిది హటకేశ్వర ఆలయం (పాయకపాడు రాయఘడ జిల్లా) రెండోది చెన్నకేశవేశ్వర ఆలయం ( గుంపా పార్వతీ పురం సమీపంలో ఉంది.) మూడవది లిసోమేశ్వర ఆలయం (సంఘం రేగిడి ఆమదాలవలస సమీపంలో ఉంది). నాలుగవది శ్రీకాకుళం పట్టణంలో వెలసిన ఉమారుద్ర కోటేశ్వరస్వామి 'ఆలయం, మణినాగేశ్వర ఆలయం (కళ్లేపల్లి శ్రీకాకుళం చేరువలో ఉంది) ఇందులో ఉమారుద్రకోటేశ్వర ఆలయాన్ని ప్రతిష్ఠించిన సమయంలో శ్రీ స్వామి వారిని దేవతలందరూ కూడా దర్శించుకుని వెళ్లారు. అదే విధంగా -ఇంద్రుడు ఆ మహాలింగమును దర్శించుకునేందుకు వచ్చారు. అప్పటికే కాలాతీతమైనది. చెప్పి, నందీశ్వరుడు స్వామివారిని దర్శించుటకు ఇది తగు సమయం కాదని ఇంద్రుడు నందీశ్వరునితో ఘర్షణకు దిగారు. అపుడు నందీశ్వరుడు కొమ్ములతో ఇంద్రుడుని రెండు పర్లాంగుల దూరంలో పడినట్లు విసిరారు. ఇంద్రుడు పడిన ఆ స్థలంలోనే ఇంద్ర పుష్కరిణి అంటారు. అప్పుడు -ఇంద్రుడు సర్వశక్తులు కోల్పోగా సూర్యభగవానుని ప్రార్థించగా ప్రత్యక్షమై "నీవు పడినచోట నీ వజ్రాయుధముతో త్రవ్వమని చెప్పారు. ఇంద్రుడు వజ్రా యుధంతో త్రవ్వగా అచ్చట పుష్కరిణి ఏర్పడి అందులో సూర్యభగవానుని విగ్రహం లభించింది. దానితో పాటు ఉష, ఛాయ, పద్మిని విగ్రహాలు కూడా. లభించాయి. అచ్చట ఇంద్రుడు దేవాలయాన్ని కట్టి ప్రతిష్ఠించారు.

అదే ఈ నాటి అరసవెల్లి క్షేత్రం.



ఎడిటోరియల్

# ఇదేం.. పంచాయితీ?

రెండేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత పంచాయతీలకు విడుదలైన నిధుల కోసం పంచాయితీ మొదలైంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు రెండు వందల డెబ్బయి ఏడు కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిధులు ఒకట్రెండు రోజుల్లో జీపీ ఖాతాల్లో జమ కానున్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ మొత్తంపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రశ్న ఒక్కటే. ఈ నిధులు ఎవరికి చెందాలి ఓవైపు అభివృద్ధి పనులకు అప్పులు చేసిన మాజీ సర్పంచులకా మరోవైపు పాలన ముగిసిన తర్వాత భారాన్ని మోసిన ప్రత్యేకాధిరులకా లేదంటే ఇప్పుడు కొత్తగా కొలువుదీరిన సర్పంచులకా ఇంకా సందిగ్ధంగానే ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి క్లారిటీ రాలేదు. కానీ, గమనించాల్సిన మౌలికమైన అంశం, అసలు రావాల్సిన నిధులెన్ని? వచ్చిన వెన్ని ఇప్పుడున్న పరిస్థితిలో ఈ రెండింటినీ విడదీసి చూడలేం. ఎందుకంటే, ఇక్కడ ఎవరి కోణం నుంచి చూసినా అందరిదీ న్యాయమైన అభ్యర్థనే. కానీ, ప్రభుత్వాల తీరే అన్యాయంగా ఉంది. రాష్ట్ర సర్కార్ అరకొర నిధుల్ని విడుదల చేసి వివాదానికి కారణమవుతున్నది. అలాగే చేసిన పనులకు కూడా నిధులివ్వకుండా గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది. సకాలంలో ఎన్నికలు నిర్వహించలేదనే సాకుతో కేంద్రం ఏకంగా నిధులే నిలిపివేసింది. 'తిలా పాపం.. తలా పిడికెడు' అన్నట్టు ఇందులో అందరి పాత్ర దాగున్నది. పంచాయతీలంటేనే గ్రామీణ ప్రాంతాల తొలిస్థాయి ప్రజాపాలన వ్యవస్థకు ప్రతిబింబాలు. ప్రతి గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రోడ్లు, వీధిదీపాలు వంటి కనీస అవసరాలు ఉంటాయి. వీటిని పరిష్కరించాలంటే వేల కోట్ల రూపాయల స్థిర నిధులవసరం. కానీ, ప్రభుత్వాలు విసిరేసిన ఎంగిలి మెతుకుల్లాగా నిధులను విదులుస్తున్నాయి. వాస్తవంగా గ్రామపంచాయతీలు నడుస్తున్నది ప్రభుత్వాల నిధులతో కాదు. ప్రజల పన్నుల మీద, సర్పంచుల అప్పుల మీద, కార్మికుల శ్రమ మీద మాత్రమే. గత ప్రభుత్వం హయాంలో అప్పటి సర్పంచులు అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి పనులు చేశారు. పల్లెప్రగతిలో భాగంగా గ్రామాల్లో శ్మశానవాటికలు, విలేజ్ పార్కులు, రైతు వేదికలు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. సుమారు రూ.ఐదు వందల కోట్ల దాకా ఆ బకాయిలే పెండింగ్?లో ఉన్నాయి. అప్పులు తెచ్చిన వారికేమో వడ్డీలు పెరిగి తడిసి మోపెడయ్యాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురై పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడినట్టు వార్తలొచ్చాయి. పరిస్థితులు కొంతమందిని పట్టణాల్లో వాచ్‌మెన్‌లుగా, కూలీలుగా మారాల్సిన దుస్థితికి చేర్చాయి. చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో పెట్టడం గత సర్కార్ తప్పిదం. తమకెందుకు ఈ భారమని కాలయాపన చేయడం ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం! చివరిసారి రెండేండ్ల కిందట ఆర్థిక సంఘం నిధులొచ్చాయి. తర్వాత మల్టీపర్పస్? వర్కర్లకు జీతాల కోసం తప్ప అభివృద్ధి పనులకు ఎలాంటి నిధులు రాలేదు. ఇప్పుడు కొత్తగా విడుదల చేసిన నిధులు కూడా గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించినవే. అందుకే తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే ఈ నిధులు వెచ్చించే హక్కుందని పాత సర్పంచుల వాదన. పల్లెల్లో పంచాయతీల గడువు ముగిసిన వెంటనే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లలేదు. సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారుల నియమించింది. మొన్న ఎన్నికలు పూర్తయ్యేవరకు కూడా జీపీల్లో కార్యదర్శులే తమ జేబుల్లోంచి డబ్బులు పెట్టారు. అప్పులు తెచ్చి మరీ పారిశుధ్య పనులు నిర్వహించారు. డీజిల్?కు, ట్రాక్టర్? ఈఎంఐలు పెద్ద మొత్తంలో కట్టారు.వారి జీతాలను సైతం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించారు. ఈ నిధులు తమకే చెందాలనేది వారి అభిప్రాయం. ఇదిలా ఉంటే, తాము గెలవడానికి అనేక హామీలు ఇచ్చామని, గ్రామాల్లో కొత్తరోడ్లు, డ్రెయినేజీలు, అభివృద్ధి పనులకు ఈ నిధుల్ని ఖర్చుచేయాలని కొత్త సర్పంచుల ఆశ.

మూలాల్ని పరిశీలిస్తే ఈ సమస్య సర్పంచులు, మాజీ సర్పంచులు, కార్యదర్శులదే కాదు, ప్రజలందరిదీ. ఇక్కడ నిధులు ఎవరివని చర్చించడం కన్నా గ్రామాలకు రావాల్సిన నిధులు సకాలంలో ఎందుకు రావడం లేదు.చేసిన పనులకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదు. పంచాయతీలు అప్పుల పుట్టలుగా మారడానికి కారణమెవరు? పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలని ఉపన్యాసాలిచ్చే పాలకులు, వాటిని విస్మరించిన ఫలితాలివి. ఇకపోతే, పదిహేనవ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నిలిపివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. విడుదల చేస్తామన్న ప్రకటనలు ఊరిస్తున్నప్పటికీ, వీటిని ఇప్పటికే విడుదల చేసుంటే ఈ గొడవే ఉండేది కాదు. అందుకే, పంచాయతీలు పాలకుల దయతో నడిచే సంస్థలను కుంటే పొరపాటు. అవి ప్రజాస్వామ్యానికి పునాదులు. నిధులు లేకుండా, అధికారాలు లేకుండా, ఎన్నికలు లేకుండా పంచాయతీలను నడపమంటే గ్రామ స్వయంపాలనను ఖాళీ కాగితంగా మార్చడమే.

# జగన్ క్రెడిట్‌ను చోరీకి పాల్పడుతున్న కూటమి పెద్దలు

- గోబెల్స్ ప్రచారం చంద్రబాబుకు కొత్త కాదు
- రెండేళ్ల కాకమునుపే కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత
- వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు

**నవతరం -పలాస**




భూ సర్వే పై చంద్రబాబు మరియు కూటమి పెద్దలు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు ఆరోపించారు. శనివారం పలాసలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూ సర్వే చేయాలని నిర్ణయించి, ప్రారంభించింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, భూ సర్వే విషయంలో చంద్రబాబు చేస్తున్నది క్రెడిట్ చోరీనే అని అన్నారు. అసలు చంద్రబాబు ఎప్పుడైనా భూ సర్వే గురించి ఆలోచించారా.. విన్నారా, చూశారా.. చేశారా అని బమ్మిడి దుర్యోధనరావు ప్రశ్నించారు. నాలుగు సార్లు సీఎం అని చెప్పుకునే వ్యక్తికి భూ సర్వే అంటే ఏమిటో కూడా తెలియదని, ఇవాళ మరోసారి స్పష్టమైనది అన్నారు. క్రెడిట్ చోరీలో చంద్రబాబు సిద్ధ హస్తుడు అని, గడచిన ఎన్నికల ముందు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై చంద్రబాబుతో పాటు ఎల్లో గ్యాంగ్ దుష్ప్రచారం చేపట్టడంతో పాటు నిరాధార ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో లబ్ది పొందిన ఈ పెద్ద మనుషులు ఇప్పుడు అదే భూ సర్వే కార్యక్రమం కొనసాగిస్తూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని బమ్మిడి దుర్యోధనరావు విమర్శించారు. రైతుల భూములు రీ సర్వే చేయించాలని ఆలోచన 2019 కి ముందు 3,648 కిలోమీటర్ల పాదయాత్రలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల బాధలు చూసిన తర్వాతే సమగ్ర రీ సర్వే ఆలోచన వచ్చిందన్నారు. అప్పటి రెవిన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని, సర్వేయర్లు లేరని,టెక్నాలజీ లేదని, మ్యుటేషన్లు , సబ్ డివిజన్లు జరగలేదని,22- ఎ ప్రొహిబిట్ లిస్టుతో రైతులని వేధించిన పాలన చంద్రబాబుదే అన్నారు. దీంతో 2019లో మేనిఫెస్టో లోనే సమగ్ర రీ సర్వే చేసి శాశ్వత భూ హక్కులు అని నాడు జగన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాటి హామీ మేరకు అధికారంలోకి వచ్చాక అమలు చేశారన్నారు. మాటలకు- పనులకు మధ్య తేడా చూపించిన ప్రభుత్వం వైయస్సార్సిపి ప్రభుత్వం అన్నారు. ఇప్పుడు చంద్రబాబు చెప్పేవన్నీ, నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన వేనని బమ్మిడి దుర్యోధనరావు గుర్తు చేశారు. జగనన్న తీసుకొచ్చిన పలు సంక్షేమ పథకాల పేర్లు మార్చి తమ ఖాతాలో చంద్రబాబు వేసుకోవడం చూస్తే,కూటమి పెద్దలు క్రెడిట్ చోరీకి పాల్పడి నట్లేనని ఆయన విమర్శించారు. రాష్ట్ర తలసరి ఆదాయం పెంపు కోసం అప్పట్లో జగనన్న తీసుకొచ్చిన ప్రాజెక్టులను ఇప్పుడు శంకుస్థాపన చేస్తూ తమవిగా కలరింగ్ ఇచ్చుకోవడం, ప్రచారం చేసుకోవడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. రంగులు మార్చే ఊసరవెల్లి సైతం సిగ్గు పడేలా పూటకోరకంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని కూటమి పెద్దలపై బమ్మిడి దుర్యోధనరావు మండిపడ్డారు. కేవలం రెండేళ్లలోపే కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటుందని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి అన్నారు. గడచిన ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు తుంగలో తొక్కడం జరిగిందని, పెట్టుబడులు సదస్సు, దావోస్ పర్యటన అంటూ హడావుడి కూటమి ప్రభుత్వం చేస్తున్న గాని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడకుండా, మరింత దిగజారే పరిస్థితి దాపురించిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి తముకున్న ఆర్థిక వనరుల మీద,అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టాలని, గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పథకాలు పేరు మార్చి కాపీ కొట్టవద్దని ఆయన హితవు పలికారు.

# తల్లి ఋణం తీర్చుకున్న తనయుడు రాజ్యాంగ శిల్పి డా. బిఆర్. అంబేద్కర్




స్వాతంత్ర్యం వచ్చి
ఏడున్నర దశాబ్దాలు దాటినా
చెక్కుచెదరని శిలాశాసనం
మన రాజ్యాంగరా

సిరాతో రాసిన అక్షరాలు కాదు
రుధిరధారలతో చెక్కిన సిద్ధాంతం
అధొఅన్యాయంపై అగ్ని అక్షరం
సమానత్వానికి శంఖారావరా

ఎన్నో దేశాలు ప్రతినిత్యం
యుద్ధాలమంటల్లో కాలిపోతుంటే...
ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే...

రోజూ కురిసేది
బాంబుల వర్షమే
పారేది రక్తపుటేరులే...
ఎటుచూసినా నరమేధమే...
వృద్ధుల విలాపాలే...
మహిళల ఆక్రందనలే...
పసిపిల్లల కన్నీటి వరదలే...

అక్కడ ప్రతి దేశం విషనాగుల వలయం
ఇక్కడ నా దేశం నిత్యశాంతికి నిలయం

స్వేచ్ఛ ఒక శ్వాస
భద్రత ఒక కవచరా
ఆ కవచమే -- రాజ్యాంగం
ఆ రాజ్యాంగానికి రక్షకుడు
అమరజీవి...డా. బిఆర్. అంబేద్కర్

తనను తనజాతిని తనకుటుంబాన్ని
అవమానాల అగాధంలో నెట్టినా...
కులం పేరుతో నిత్యం కాటేసినా...
బడి గుడి తలుపులు మూసేసినా...
అంటరానివాడంటూ అవహేళన చేసినా

అవమానాన్ని...ఆయుధంగా చేసిన
వేదనను...విజ్ఞానంగా మలచిన
రుధిరాన్ని...సిరా చుక్కలుగా మార్చిన
భారత రాజ్యాంగ రూపశిల్పి
అమరజీవి...డా. బిఆర్. అంబేద్కర్

దేశానికి...చైనా గోడలా
ప్రపంచానికి...ఈఫిల్ టవర్?లా
భారత ప్రజాస్వామ్యానికి
కోహినూర్ వజ్రంలా...
పాలకులకు...మంత్రదండంలా

ప్రపంచంలోనే
అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని
పటిష్ఠమైన భారత రాజ్యాంగమనే
ఒంటిస్తంభంపై నిలబెట్టి...
తల్లిభారతి ఋణాన్ని తీర్చుకున్న

ఘనుడు త్యాగధనుడు ...
భరతమాత ముద్దుబిడ్డ....
అణగారిన వర్గాల ఆశాకిరణరా
అందరివాడు ఆపద్బాంధవుడు...
జ్ఞానసూర్యుడు...అపర మేధావి...
అమరజీవి...డా. బిఆర్. అంబేద్కర్రా

(అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు)



కవి రత్న
సాహిత్య ధీర,
సహస్ర కవి భూషణ్,
**పోలయ్య కూకట్లపల్లి,**
అత్తాపూర్, హైదరాబాద్

# మంచం పట్టిన పెన్షనర్లకు చేయూత



**నవతరం - జి.సిగడాం**

ఈ మండలం వాండ్రంగి గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మంచం పట్టిన ఇద్దరు పెన్షనర్లకు,అలాగే మరో అయిదుగురికి ఐరిష్ నిర్వహించి జీవిత ధ్రువపత్రాలను అందజేశారు.స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం శాఖ ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సూర్యప్రకాశరావు,వాండ్రంగి దామోదరరావు ఆధ్వర్యం వహించారు.జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి అంకం ధర్మారావు పర్యవేక్షిస్తున్నారు.

వ్యాధిగ్రస్తులైన విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులెవ్వరైనా ఫోన్ చేసి సమాచారం అందిస్తే వారింటికే వచ్చి ఐరిస్ ప్రక్రియను జరిపి జీవిత ధ్రువపత్రాలను అందజేయగలమని నిర్వాహకులు తెలిపారు.

# అభయం రక్తదాన శిబిరంలో విశ్వజ్యోతి విద్యార్థులు




**నవతరం -టెక్కలి**

టెక్కలి అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో శనివారం శ్రీ విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పినకాన జోగారావు సౌజన్యంతో 15 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారని అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి వచ్చిన విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ.. జ్ఞాపిక తో సత్కరించి పోషకాహార కిట్ అందజేశారు.

ఈ కార్యక్రమం లో అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు, సంఘ సభ్యులు అద్దాల వీరభద్రాచారి, కళాశాల అధ్యాపకులు లక్ష్మణరావు, హరికృష్ణ, మధు,మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

# సూర్యనారాయణ నమోస్తుతే!!



సూర్యుడు సవిత్రుమండల మధ్యవర్తి, సకల జీవరాశులకు శక్తినిచ్చేవాడు. స్వయంప్రకాశకుడు జ్యోతి స్వరూపుడు, సూర్యనారాయణునిగా విఖ్యాతుడు. మనం చేసే ప్రతిపనికి 'కర్మసాక్షి' శ్రీసూర్యనారాయణ, లోకపారాయణ, దైవచూడామణీ! అని నిత్యం ప్రార్థిస్తాం. సూర్యనమస్కారం చేసి దినచర్య ప్రారంభిస్తాం. నవగ్రహాధిపతి, సింహరాశికి అధిపతి, ఆరోగ్యము, శక్తిని ఇచ్చేవాడు. పితృకారకుడు, జగత్తుకు ఆత్మ, తూర్పుకు అధిపతి. అదితి, కశ్యపుల కుమారుడు కనుక ఆదిత్యుడు అని అంటారు. ద్వాదశ ఆదిత్యులున్నారు. సప్తాశ-?వరథం పై మేరువు చుట్టూ తిరుగుతాడు. సారథి అనూరుడు, సూర్యకిరణములోని ఏడు రంగులే నప్తాశ్వాలు సూర్యోపాసన భారతీ-యులే కాక ప్రపంచంలో చాలా దేశాలవారు చేస్తారు. దుర్వాసుని వరం వల్ల కుంతీదేవి సూర్యుని ఉపాకించి కర్ణుని కన్నది. వనవాసంలో ధర్మరాజు సూర్యాను గ్రహంతో అక్షయపాత్ర పొందారు. 'రవి' అంటే సూర్యుడే అంటే పరిసరాలను, పుట్టించేవాడని అర్థం. స్వయంభువుడని వేదార్థం. భువరక్షకుడు అంతర్యామి కూడా. జ్యోతిశ్శాస్త్రంలో ఆత్మకారకుడు రవి. సూర్యుని వృషభంగా, భూమిని గోవుగా, సంవత్సరాన్ని దూడగా "సువర్ణసూక్తం" చెబుతుంది. దివారాత్రులు సూర్యుని వల్లనే జరుగుతాయి. కాలగమనం ఆయనపైనే ఆధారపడ్డది. సూర్యకిరణాలలో 'డి' విటమిస్తున్నాయి. ఉదయసంధ్యలో అల్ట్రా వయొలెట్ కిరణాలు ఆరోగ్యాన్నిస్తాయి. విశ్వాత్మ అయిన సూర్యునుపాసించి శ్రీకృష్ణుని కుమారుడు సాంబుడు తన పోగొట్టుకున్నాడు.

మయూరకవి సూర్యుని ఉపాశించి, ఆరోగ్యం పొంది" మయూరశతకం' వ్రాశాడు. అందుకే 'ఆరోగ్యం భాస్కరా. 'చే' అని లోకం భావిస్తోంది. లోక బాంధవుడైన సూర్యుణ్ణి రథసప్తమినాడు పూజించి, అవుపాలతో, అవ్వపిడకలపై పాలు పొంగించి పాయసం చేసి, చిక్కుడు కాయలతో రథంచేసి, చిక్కుడు ఆకులలో పాయసాన్ని వుంచి సూర్యునికి నివేదన చేస్తాం. ఆరోజునే చిక్కుడు, జిల్లేడు ఆకులను ఒంటిమీద పెట్టుకుని చన్నీళ్ళ స్నానం చేసి, సూర్య నమస్కారాలతో ఎ అనుగ్రహం పొందుతాం.

మాఘం సూర్యునికిష్టమైన నెల. ఆ నెలంతా అరుణ పారాయణ చేస్తాం.. రోజూ మనకు కనిపించే సూర్యునికి మన హృదయమే. గుడి. కాని ఆయనకు రెండు చోట్ల మాత్రమే. ఆలయాలున్నాయి. ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క దేవాలయం సూర్యదేవాలయం. అక్కడ యిప్పుడు సూర్య విగ్రహం లేదు. రెండవది మన రాష్ట్రంలో శ్రీకాకుళం 'దగ్గర 'అరసవల్లి'లో శ్రీసూర్యనారాయణ స్వామి 'ఆలయం. కోణార్క చరిత్రపుటల్లో మాత్రమే వుంటే, ఇప్పుడు అరసవల్లి ఒక్కటే సూర్యదేవాలయం అయింది. దేశంలోని అన్ని ప్రాంతాల భక్తులకు కూడ ఆదరణీయమైంది.

## సూర్యదేవాలయం :

అరసవల్లిలో సూర్యదేవాలయం పెద్ద ప్రాంగణంలో ఉంది. కళింగ కళాశైలితో నిర్మాణమైంది. గర్భగుడిలో గౌడ, కళింగ పద్ధతి కన్పిస్తుంది. ద్వారం లేని హాలులా ఉటుంది. ముఖ మండపములో నుంచిని దర్శించాలి. స్వామి విగ్రహం. ఆకర్షణీయంగా వుంటుంది. మహాభారత యుద్ధ సమయంలో ఎ బలరాముడు తీర్థయాత్రలకు బయల్దేరి, సకల తీర్థాలు సేవించి తిరిగి వచ్చాడు. అన్నీ తిరిగాడా! అన్న అనుమానం లోకులకు వచ్చిందని తెలుసుకున్న బలరాముడు రోషంతో తన ఆయుధ మైన నాగలితో భూమి మీద ఒక దెబ్బ వేసి నేను అన్నితీర్థాలు తిరిగినది సమైతే అక్కడ గంగ ఉద్భవిస్తుంది. అన్నాడు. నాగలి. చాలు వెంబడి వీరు చిమ్ము ప్రవహించిందట. అదే నాగావళి నది శ్రీకాకుళానికి దక్షిణాన ప్రవహిస్తోంది. నది కలుస్తుంది. ఇక్కడే శ్రీ కోటీశ్వర స్వామి ఆలయం వుంది. దేవేంద్రుడు కోటీశ్వరస్వామి దర్శనానికి వచ్చాడు. ఆ సమయంలో పార్వతీ పరమేశ-శ్వరులు ఏకాంతంగా ఉన్నారని నంది. అనుమతించలేదు. కోపం వచ్చి నందిపై కలబడ్డాడు. నందీశ్వరుడు కొమ్ములతో దేవేంద్రుణ్ణి విసిరేశాడు. గాయాలతో రక్తసిక్తమైన అమరలోక ప్రథమైన దేవేంద్రుని విషయం తెలిసి దేవగురువు బృహస్పతి వచ్చి ఆరోగ్యం కోసం మారుణ్ణి ప్రార్థించమని హితవు చెప్పాడు. శరీపతితీవ్ర తపస్సు చేస్తే సూర్యభగవానుడు ప్రత్యక్షమై ఆరోగ్య వంతమైన తొలి రూపమును ఆయనకు ప్రసాదించాడు. సూర్యకిరణాల వల్ల ఇంద్రునికి హర్షం. (ఆనందం) కల్గిన ప్రదేశం కనుక హర్ష వల్లి అయింది. ప్రైవేదా 'అరసవల్లి' అని మారింది.

7వ శతాబ్దంలోనే 'బ్దంలోనే ఇక్కడ సూర్య దేవాలయం ఉంది. ఆ కాలంలో కళింగ రాజు దేవేంద్రవర్మ ఎన్నో దానాలు చేసి, ఆలయాభివృద్ధికి కృషి చేసినట్లు శాస నాలు ఉ న్నాయి. మహ్మదీయ దండ యాత్రలో ఆలయం దెబ్బతిన్నది. క్రీ.శ. 1788లో యలమంచిలి పుల్లాజి వంతులు అనే భక్తశిఖామణి ఆలయాన్ని పునరుద్ధరించినట్లు సాక్ష్యాలున్నాయి. "అదనపల్లికి 40 కిలోమీటర్ల దూరంల్నో మలింగ క్షేత్రం ఉంది. శ్రీముఖ లింగే శ్వరుడు చాలా మహిమ కల స్వామి ఆ ఊర్లో ఇప్పిలి సూరప్ప, అక్కన్న అన్నదమ్ములు సూర్యభగవానుడు వారి కలలో కన్పించి, తాను అరసవల్లిలో వెలసి వున్నానని, తనను సేవించి తరం చమని చెప్పాడట. వెంటనే వారిద్దరు అరసవల్లి చేరి అక్కడ స్వామిని సేవిస్తూ నిర్వహణ బాధ్యతను కూడా తీసు కున్నారు. ఇప్పటికీ ఇక్కడ 'ఇప్పిలి' వంశీకులే అర్చకులు, ధర్మకర్తలు కూడా.

ఒకరోజు చక్కని ప్రకృతి సౌందర్యం మధ్య తోటలు, పంటపొలాల మధ్య సూర్య నారాయణ స్వామి ఆలయం చాలా మనోహరంగా వుంటుంది. రథసప్తమి నాడు ఉత్సవం చాలా బాగా చేస్తా-రు.. వేలాది భక్తులు నిత్యం వచ్చి సూర్యో పాసనచేసి, ఆరాధన, పూజలు చేసి ఆరోగ్యాన్ని పొందుతారు. సూర్యస్తవం ఆరోగ్యవంతులవుతారు. దీక్షతో సూర్యసమ-స్కారములు చేసి ఆరోగ్య భాగ్యం పొందుతారు. చేతకానివారు పురోహితులతో చేయించి, తీర్థ ప్రసాదాలను గ్రహించి, సూర్యానుగ్రహ పాత్ర, లౌతారు. దేశంలోనే మహిమాన్వితమైన ఈ సూర్య దేవాలయాన్ని చూసి, అనా రోగ్యాన్ని పోగొట్టుకుని, ఆనందవల్లిని, "హరనల్లి'లో పొందుదాం!"



" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
" కవన సాగర "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 :
హయత్ నగర్ :
హైదరాబాదు

# అధిక యూరియాతో నేల గుల్ల..
# నానోతోనే మేలు

- సేంద్రీయ పదార్థం దెబ్బతింటే దిగుబడులకు గండి
- అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు



**నవతరం-కోటబొమ్మాళి**

యూరియాను అవసరానికి మించి వాడటం వల్ల సాగు భూములు సారం కోల్పోయి, దీర్ఘకాలంలో నేల బలహీనపడే ప్రమాదం ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ రూపొందించిన 'మినుము సాగు' బ్రోచర్?తో పాటు, యూరియా మితిమీరిన వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.

నానో యూరియా దిశగా రైతులు మళ్లాలి :

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకం పెరగడం వల్ల నేలలో ఆమ్లత్వం పెరిగి, సేంద్రీయ పదార్థం తగ్గిపోతోందని అన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమై ప్రజారోగ్యంపై కూడా ప్రభావం పడుతోందని హెచ్చరించారు. సాంప్రదాయ యూరియాకు బదులుగా రైతులు నానో యూరియాను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. తక్కువ మోతాదులో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే నానో యూరియా వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, నేల ఆరోగ్యం కూడా మెరుగుపడు తుందని వివరించారు. రైతులు తమ పొలాల్లో విచ్చలవిడిగా ఎరువులు వేయకుండా తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. నేల స్వభావాన్ని బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వాడితేనే నాణ్యమైన దిగుబడులు వస్తాయని, మినుము సాగులో విత్తన శుద్ధి నుంచి తెగుళ్ల నివారణ వరకు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియాపై శిక్షణ ఇచ్చి, వారిని ఆధునిక సాగు దిశగా ప్రోత్సహించాలని ఆదేశించారు.

మినుము సాగులో వచ్చే రసం పీల్చు పురుగులు, బూడిద తెగులు, మారుక మచ్చల పురుగు వంటి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కరపత్రాల ద్వారా రైతులకు చేరవేస్తున్నట్లు తెలిపారు. 2025-26 రబీ సీజన్?లో రైతులు వీటిని అనుసరించి లాభసాటి దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాథ స్వామి, ఏడీఏ జగన్మోహన్ రావు, ఏడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# 27న జెడ్పీ బడ్జెట్ సమావేశం

**నవతరం -శ్రీకాకుళం**

జిల్లా ప్రజా పరిషత్ బడ్జెట్, స్థాయి సంఘ సమావేశాలను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ నూతన సమావేశ మందిరంలో జెడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి పనుల పురోగతిపై స్థాయి సంఘ సభ్యులతో సమీక్ష నిర్వహిస్తామని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరుకావాలని సీఈఓ కోరారు.

# సమన్వయం, సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాలి



- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి
- రథసప్తమి వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- పోలీసు అధికారులు, సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశాలు చేసిన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్.

**నవతరం -శ్రీకాకుళం**

అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న రథసప్తమి మహోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారు తెలిపారు. రథసప్తమి సందర్భంగా నేటి రాత్రి నుంచే ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున, వారి దర్శనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ స్పష్టంగా ఆదేశించారు.

అరసవల్లిలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించి విధి నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సమగ్ర దిశానిర్దేశాలు చేశారు. భక్తుల దర్శనానికి, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ముందుగా భౌగోళిక మ్యాప్ ద్వారా ఆలయం పరిసర ప్రాంతాలు, ఆలయానికి వచ్చే ప్రధాన మార్గాలు, వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రదేశాలు, ప్రసాదం కౌంటర్లు, క్యూ లైన్ల నిర్వహణ విధానం, పాదరక్షలు ఉంచే ప్రాంతాలు, విఐపి దర్శన మార్గాలు, ప్రత్యేక కంట్రోల్ రూమ్ స్థానం తదితర అంశాలను అధికారులకు, సిబ్బందికి వివరించారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన ప్రాంతాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శనానికి వస్తారని, వారి భావోద్వేగాలను గౌరవిస్తూ క్యూ లైన్ల నిర్వహణ క్రమబద్ధంగా జరిపి, శాంతియుతంగా దర్శనం కల్పించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, బస్సులకు కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలు నిలిపేలా భక్తులకు సరైన మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. దాతలు మరియు ప్రత్యేక టికెట్ల ద్వారా వచ్చే భక్తుల కోసం ప్రత్యేక దర్శన మార్గాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పరిస్థితులను బట్టి ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే అమలు చేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి మొత్తం ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

# స్వామి దర్శనంలో కెసిపి సిమెంట్ సీఈవో కే.రామకృష్ణ





(నవతరం శ్రీకాకుళం)

కెసిపి సిమెంట్ సీఈవో కే. రామకృష్ణ శుక్రవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా అరసవిల్లిలోని ప్రఖ్యాత శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాన్ని అందించారు. అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**రథసప్తమి ఏర్పాట్లు పటిష్టం:**

ఈ సందర్భంగా కే. రామకృష్ణ మాట్లాడుతూ, ఆదివారం రథసప్తమి సందర్భంగా జరిగే వేడుకలను రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోందని తెలిపారు. ఇప్పటికే వేడుకలకు సంబంధించి అన్ని పటిష్టమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

**నిత్య అన్నదానానికి విరాళం:**

ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా రూ.10,116 విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జె. విజయ్ కుమార్, కే. హరినాథ్, శ్రీకాకుళం సిమెంట్ జిల్లా ప్రెసిడెంట్ కే. సీజు, నండూరి చందు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువే ఆభరణం

## ఐ,సిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ నాగరాణి





(నవతరం శ్రీకాకుళం)

శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఒక పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవాణ్ణి శ్రీకాకుళం అర్బన్ ఐసిడిఎస్సి మరియు బాలల హక్కుల పరిరక్షణ వేదిక (ఏపీ సిఆర్పిఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమము పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతనజరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి నాగమణి, విశిష్ట అతిధులుగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక ( ఏపీ సిఆర్పిఎఫ్) రాష్ట్ర కన్వీనర్ గురుగుబెల్లి దామోదరరావు జిల్లా కన్వీనర్ బెందాళం వరలక్ష్మి , ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.యశోదలక్ష్మి పాల్గొన్నారు. ముఖ్య అతిథి నాగరాణి మాట్లాడుతూ మనిషి జీవితంలో బాల్యం చాలా ముఖ్యమైనదని, మంచి చెడ్డ తేడా తెలియకుండా ఉండడం కూడా బాల్యములోనేనని, విద్యార్థులు చరవాణి కి దూరంగా ఉండాలని , ఆడపిల్లల చదివే ఆభరణం మని అన్నారు, విశిష్టత అతిథి రాష్ట్ర కన్వీనర్ దామోదరరావు మాట్లాడుతూ ముఖ్యంగా బాల్య దశలోనే బాలికలు అసమానతలకు, అవమానాలకు శారీరక మానసిక వివక్షతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , బాలికను ఉద్దేశించి గేయాన్ని ఆలాపన చేశారు, వరలక్ష్మి మాట్లాడుతూ బాలికలపై నిత్యము జరుగుతున్న లైంగిక వేధింపులు పై సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ కర్తవ్యం అని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే బాల్య వివాహాలు అరికట్టాలని ప్రతిజ్ఞ చేయించారు. దామోదర్ రావు ఆర్థిక సౌజన్యంతో పలు విద్యార్థులకు జామెంట్రీ బాక్సెస్, పెన్స్ ఇచ్చి బాలికలను అభినందించారు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను అందరూ ప్రోత్సహించాలని, 10 వ తరగతి చదువుతున్న బాలికల్లో SSC పబ్లిక్ పరీక్షల్లో తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన బాలికలకు 1000 నగదు ప్రోత్సాం అందజేస్తానని దామోదర్ చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# వైకాపా శ్రీకాకుళం జిల్లా సోషల్ మీడియా వింగ్ సెక్రటరిగా గుజ్జల అప్పలరాజు

(నవతరం శ్రీకాకుళం)

ఈ మేరకు నియామక పత్రాన్ని ఆయనకు పార్టీ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్బంగా అప్పలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా జిల్లా వింగ్ సెక్రటరిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎంపిపీ గొండు రఘురాం, స్దానిక నాయకులు ముంజేటి కృష్ణమూర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# ఐతం కళాశాలలో ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం ముగింపు

## డైరెక్టర్ ప్రో. వివి నాగేశ్వరరావు




నవతరం టెక్కలి

ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు మరియు లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌పై నిర్వహించిన ఐదు రోజుల ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు తెలిపారు. విద్యారంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యాపకులకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఏఎంఐఈఈ అసోసియేషన్--బీహార్ సహకారంతో "బోధన, పరిశోధన మరియు పరిశ్రమల కోసం జనరేటివ్ కృత్రిమ మేధస్సు ౘ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్" అనే అంశంపై ఈ శిక్షణను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణకు ఛైర్‌పర్సన్‌గా డా. అమిర్ జునైడ్ అహమ్మద్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు బోధన అభ్యాస విధానాలు, పరిశోధన కార్యకలాపాలు, పరిశ్రమలలో వినియోగంపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. కంటెంట్ రూపకల్పన, పరీక్షల తయారీ, విద్యార్థుల చురుకుదనం పెంపు, పరిశోధన మద్దతు, విద్యా రచన మరియు ఉత్పాదకత పెంపునకు ఉపయోగపడే సాధనాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా అధ్యాపకులు తమ బోధనలో ఆధునిక సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించుకునే నైపుణ్యాలు సాధించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. ఎస్. శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అధ్యాపకుల వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఎ. దశరద, సహా కన్వీనర్‌గా డా. బి. కిరణ్ వ్యవహరించగా, సమన్వయకర్తగా మరియు ఆ విభాగాధిపతిగ డా. ఎం.వి.బి. చంద్రశేఖర్ బాధ్యతలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# రథసప్తమి పోలీసు బందోబస్తు తుది పరిశీలన

## ఎటువంటి లోపాలు ఉండకూడదు: జిల్లా ఎస్పీ



(నవతరం శ్రీకాకుళం)

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న రథసప్తమి మహోత్సవాల సందర్భంగా చేపట్టిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారు తుది స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును పక్కాగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. డీఎస్పీ వివేకానందతో కలిసి జిల్లా ఎస్పీ ఆలయ పరిసర ప్రాంతాలు, దర్శన మార్గాలు, క్యూ లైన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, ప్రసాదం కౌంటర్లు, పాదరక్షలు ఉంచే ప్రాంతాలు, విఐపి దర్శన మార్గాలు, కంట్రోల్ రూమ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు సజావుగా ఉండేలా చూడాలని, క్యూ లైన్ల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేలా పోలీసు బృందాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, సీసీ కెమెరాల ద్వారా అన్ని ప్రాంతాలపై నిఘా ఉంచాలని సూచించారు. భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి అవసరమైన మార్గనిర్దేశం అందించాలని, పోలీసు సిబ్బంది సమన్వయంతో, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. రథసప్తమి వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా జరిగేలా ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలిక బాట..భారత భవిత మాట

## వ్యక్తిత్వ వికాస నిపుణులు మాచన రఘునందన్



(నవతరం శ్రీకాకుళం)

బాలికల సృజనాత్మకతకు తగిన ప్రోత్సాహం లభిస్తే..చదువు తో పాటు కళల పై కూడా పట్టు సాధించే అవకాశం ఉంటుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఆలోచన ల కు సాక్షర రూపం ఇచ్చేది అభిరుచి అని,నృత్యం,సాహిత్యం, సంగీతం,ఆర్ట్,వంటి రంగాల్లో.. బాలికలకు ఉన్న ఆసక్తిని గమనించి,తదనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం తల్లి,దండ్రుల కు ఉందని రఘునందన్ గుర్తు చేశారు.మానసిక ఉల్లాసానికి,ఆలోచన లో పరిణతి కి బాలికల మేధ ..ప్రతిభ,పాటివాల రూపం లో నే ఆవిష్కృతం అవుతుందని "మాచన" స్పష్టం చేశారు.పద్మ శ్రీ లు మొదలుకుని, త్రివిధ దళాల్లో.. రాజకీయాల్లో తమ దైన స్థాయిలో,శైలి లో ఔరా అనిపించేలా స్త్రీ శక్తి ముందడుగు వేస్తున్నారు అంటే వారికి బాలికలు గా ఎంతో ప్రోత్సాహం ఉంటేనే సాధ్యం అవుతుందని రఘునందన్ అన్నారు. సికింద్రాబాద్ ఓల్డ్ సఫిల్ గూడా లో నివసించే నందకిశోర్ అనిత లు మాచన ప్రశంస, అభిజ్ఞ ల ప్రతిభ ను ప్రోత్సహించడం పట్ల రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు.చిన్నారులను అభినందించారు.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli**, Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**